## విజయనగరం




# భూగర్భ జలాలు పెరిగేలా చూడండి: కలెక్టర్

విజయనగరం జననేత న్యూస్: జిల్లాలోని జలధార-నీటి భద్రత కింద చేపడుతున్న పనులతో భూగర్భ నీటి మట్టం పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రామసుందర్ రెడ్డి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి జలధార-నీటి భద్రతపై మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. జలధార కింద 215 ప్రాధాన్య గ్రామాల్లో 1,679 చెరువుల పనులకు అంచనాలు తయారు చేయాలన్నారు. ఈ గ్రామాల్లో భూగర్భ జల మట్టాలు పెరిగేలా ప్రతిపాదనలు ఉండాలన్నారు. జిల్లాలో ఉన్న 8,010 చెరువుల పనులను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్‌డీవో సత్తిబాబు, జలవనరుల ఈఈ ఎంవీ రమణ, డీఈ గోవిందరావు, డ్వామా పీడీ శారదాదేవి పాల్గొన్నారు.

ఎంపి లాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ రామసుందర్ రెడ్డి ఆదేశించారు. ఎంపీ లాడ్స్ పనుల ప్రగతిపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ నిధులతో మంజూరైన పనులు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. విజయనగరంలో 68 పనులు, విశాఖ ఎంపీ



నుంచి నాలుగు, ముగ్గురు రాజ్యసభ సభ్యులకు సంబంధించి 8 పనులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో సీపీవో బాలాజీ, ఏపీఈపీడిసిఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తును సవాలుగా తీసుకోండి: ఎస్పీ




విజయనగరం జననేత న్యూస్:నేరస్వభావం మారుతుండడంతో కొత్తతరహా కేసులు నమోదవుతున్నాయని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఈ తరుణంలో కేసుల దర్యాప్తును సవాలుగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. బుధవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న వివిధ కేసులు, చార్జిషీట్ల సమీక్ష చేశారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ కేసుల మిస్టరీలను ఛేదించేందుకు సాంకేతికత ను అందిపుచ్చు కోవాలన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం.. వ్యక్తిత్వ హననానికి పాల్పడటం వంటివి తీవ్రంగా పరిగణించాలన్నారు. ఈ సాక్ష్య యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సౌమ్యలత, డీఎస్పీలు గోవిందరావు, ఎస్. రా?ఘవులు, వీరకుమార్, న్యాయసలహాదారులు వై.పరశురాం, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

విజయనగరం జననేత న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లలితకుమారి కోరారు. స్థానిక ఎస్సీ కాలనీలో ఆమె పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించారు. ప్రజలకు విద్యు త్ భారం తగ్గించేందుకు సోలార్ సిస్టంను వినియోగిం చుకోవాలన్నారు. దళితులకు ఉచితంగా 2 కిలో వాట్స్ పవర్ సోలార్ సిస్టంను ప్రభుత్వం అందిస్తోందని తెలి పారు. నియోజకవర్గంలో 4,892 మంది ఎస్సీ, ఎట్టీలకు విద్యుత్ కనెక్షన్ ఉండగా.. అందులో 2,322 మందికి సో లార్ పథకం మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్య క్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వర రావు, చొక్కాకుల మల్లునాయుడు, జీఎస్.నాయుడు, మల్లా రామకృష్ణ రాజేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ లక్ష్మణ రావు, ఈఈ సురేష్‌బాబు, డిప్యూటీ ఈఈ బి.వెంకట రావు, ఏఈ రామారావు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం

విజయనగరం జననేత న్యూస్: 'ప్రజాదర్బార్'లో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు ఎమ్మెల్యే అదితి గజపతిరాజు చెప్పారు. ఆ ప్రణాళిక ప్రకారం స్వల్పకాలిక, దీర్ఘకాలిక, ఆర్థికపరమైనవిగా విభజించి.. ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో విజయనగరం మండల పరిధిలోని గ్రామాలు, నగర పరిధిలోని వివిధ డివిజన్ల నుంచి ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే అదితి గజపతిరాజు దృష్టికి తీసుకువచ్చారు. వీటి పరిష్కారానికి కృషి చేయనున్నట్టు ఆమె చెప్పారు. ముఖ్యంగా రోడ్లు, కాలువలు, లైటింగ్‌తో పాటు, పింఛన్లు, ఇళ్లు, ఇంటి రుణాలు మంజూరు చేయాలని కోరుతూ పలువురు వినతులు సమర్పించారు.



# ఉపాధి పథకాన్ని వినియోగించుకోండి: ఎంపీ శ్రీభరత్

విజయనగరం జననేత న్యూస్: ఉపాధి పథకాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ఎంపీ శ్రీభరత్ అన్నారు. కొలుకుపాలెం గ్రామంలో తాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే లలితకుమారితో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించాల్సి ఉండగా ఈ ప్రాంత ప్రజలు 40 రోజులు మాత్రమే వినియోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ప్రజలు అడుగు తున్నారని.. ఈ విషయమై పార్లమెంటులో ప్రస్తావిస్తానన్నారు. ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ రూ.220 కోట్లు జలజీవన్ మిషన్ నిధులతో తాగునీటి పథకాల పనులు చేపడుతున్నట్లు చెప్పారు. దబ్బిరాజుపేటలో తాగునీటి సమస్య ఉన్నట్టు తన దృష్టికి వచ్చిందని.. దీని పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శానాపతి లీల, అప్పారావు, మండల టీడీపీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కె.రమణమూర్తి, ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, సహకార సంఘ సభ్యుడు గుంటపల్లి దేముడుబాబు, గోగాడ జగన్నాథం నాయుడు, కూటమి నాయకులు అప్పారావు, సత్తిబాబు, లట్టాల పవన్ పాల్గొన్నారు.

# రైతులు పంటమార్పిడి విధానం అమలు చేయాలి: కలెక్టర్

పార్వతీపురం, జననేత న్యూస్: రైతులు పంట మార్పిడి విధానం అమలు చేయాలని, దీనివల్ల అధిక లాభాలు వస్తాయని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. డీఏఆర్‌టీపీ ప్రోగ్రాంలో భాగంగా వీరఘట్టంలోని ఎంపీడీవో కార్యాలయంలో ైరతులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వరి పంట కాకుండా ఉద్యానవన పంటల వైపు దృష్టి సారించాలన్నారు. ఇక్కడ పండిస్తున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ చేసే విధంగా షాపులు పెట్టించాలని డీఆర్‌డీఏశాఖకు ఆదేశించారు. పొలాల గట్లను ఖాళీగా ఉంచకుండా ఆకుకూరలు, తీగజాతి కూరగాయలు, కంది, అరటి, బొప్పాయి వంటి పంటలు వేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలన్నారు. వర్షాలు రాకముందు నవధాన్యాలు పీఎండీఎస్ 20-30 పంటల విత్తనాల మిశ్రమాన్ని భూమిలో వేసుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో 365 రోజులూ పండే ఏటీఎం మోడల్ కూరగాయల విత్తనాలను కలెక్టర్ వేశారు. అనంతరం వీరఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. జనగణనపై ఎన్యూమలేటర్లకు ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. తప్పులు లేకుండా జనగణన చేపట్టాలని, ప్రజలకు వారి ఫోన్‌లోనే వివరాలు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



కలెక్టర్ సందర్శించారు. వీరఘట్టంతో పాటు వంగర, బిటివాడ, జీఎంవలస, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని రోగులు కూడా ఇక్కడికే వైద్యం కోసం వస్తున్నారని, ఈ పీహెచ్‌సీని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంగా మార్చాలని వైద్యులు ప్రదీప్‌కుమార్, సాయికుమార్ కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, డిప్యూటీ కలెక్టర్ దిలీప్ చక్రవర్తి, ఏడీఏ రత్నకుమారి, మండల ప్రత్యేకాధికారి విజయశాంతి, ఏవో సౌజన్య, ఎంపీడీవో బి.వెంకటరమణ, తహసీల్దార్ సాయి కామేశ్వరరావు, ఉద్యాన, వెటర్నరీ శాఖల అధికారులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

పార్వతీపురం, జననేత న్యూస్: జిల్లాలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆదాయాన్ని పెంచడం, వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించడమే ధ్యేయంగా డీఆర్‌డీఏ సరికొత్త ఆలోచనలు చేయాలన్నారు. ప్రతి మండలంలో మహిళా మార్ట్ , క్లస్టర్ వారీగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల పంపిణీకి వినూత్న డెలివరీ వ్యవస్థను అందుబాటులోకి తేవాలని సూచించారు. మండల స్థాయికి పరిమితమైన ఎఫ్‌పీవోలను మరింత విస్తరించాలన్నారు. ప్రతి మండలంలో ఎంఎస్‌పీ కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానిక యువతను డెలివరీ బాయ్స్‌గా, కంప్యూటర్ ఆపరేటర్లుగా నియమించాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడి పంటల ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, ఐటీడీ ఏపీవో పి.మురళీధర్, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు




## పార్వతీపురం మన్యం



# పట్టణాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తా: ఎమ్మెల్యే బోనెల

పార్వతీపురం, జననేత న్యూస్: పట్టణాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పట్టణంలోని ఆరో వార్డులోని మణికంఠ కాలనీ, కొత్తపోలమ్మ రాజీవ్ కాలనీలో రహదారులు, కాలువల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేస్తోంద న్నారు. అంతే కాకుండా 30 వార్డుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తీవ్రతరం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ అధికారులను ఆ సందర్భంగా ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అ?ధ్యక్షులు కోలా మధు ఉన్నారు

# నేరాల నియంత్రణకు డ్రోన్ పోలిసింగ్: ఎస్పీ

పార్వతీపురం, జననేత న్యూస్: అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు, నేరాల నియంత్రణకు, మాదవద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్ పోలిసింగ్ నిర్వహించాలని ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి ఆదేశించారు. జిల్లా పోలీస్ సమావేశ మందిరంలో నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి పీఎస్ పరిధిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి బా?ధితులకు న్యాయం చేయాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్లలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రజలకు కనబడేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ-చలానా, డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సారా నివారణకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మహిళా సంబంధిత నేరాల కేసుల దర్యాప్తును త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో సాంకేతికతను జోడించి పెండింగ్ కేసులను త్వరితిగతిన పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ కేసులపై ఆరా తీసి వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన ప్రతి కేసు వివరాలను క్షుణ్ణంగా సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలన్నారు. సైబర్ నేరాలు, శక్తి యాప్, మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాల గురించి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వెంకటేశ్వరరావు, పార్వతీపురం ఏఎస్పీ మనీషా వంగలరెడ్డి, డీఎస్పీ రాంబాబు, డీసీఆర్‌బీ సీఐ ఆదాం, ఎస్బీ సీఐ రమణమూర్తి, సైబర్ సెల్ సీఐ తదితరులు పాల్గొన్నారు.




## రీసర్వేలో నిర్లక్ష్యం తగదు

పార్వతీపురం, జననేత న్యూస్: జిల్లాలో జరుగుతున్న ప్రతిష్టాత్మక భూ రీసర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి హెచ్చరిం చారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో రీసర్వే పురోగతి, మ్యుటేషన్ల పెండింగ్ అంశాలపై సమీక్షించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరగడానికి వీలు లేదని, ఒకవేళ ఏమైనా పొరపాట్లు జరిగితే దానికి సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమన్వయంతో పనిచేసి వచ్చే శనివారం నాటికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి ఎం.శ్రీనివాసరావు, డీఐవోఎస్ఎంఎస్, ఆర్ఎస్‌డీటీలు, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



## శ్రీకాకుళం



# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

శ్రీకాకుళం, జననేత న్యూస్: జిల్లాలో పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధా న్యం ఇస్తూ వారి సమస్యల పరిష్కారానికి చర్య లు తీసుకుంటున్నామని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అన్నారు. దయల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని నిర్వహించి సిబ్బంది నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తం గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది వ్యక్తిగత, ఉద్యోగ సంబంధిత సమస్యలను నేరుగా ఎస్పీకి ఫోన్‌లో వివరించారు. వారి సమస్యలను తెలుసు కున్న ఎస్పీ తక్షణం పరిష్కారానికి చర్యలు తీసు కుంటానని భరోసా కల్పించారు. ఆయన మాట్లాడుతూ..



పోలీస్ గ్రీవెన్స్ ద్వారా ఉద్యోగ రీత్యా సీనియార్టీ, ప్రమోషన్లు, సరెండర్ లీవ్స్, ఇతర సెలవులు మంజూరు, వేతన బకాయిలు, ఇంక్రిమెంట్, ఆరోగ్య సమస్యలపై తెలియజేయ వచ్చన్నారు. అలాగే విధి నిర్వహణలో ఎదు రయ్యే ఇబ్బందులు, భద్రతా సమస్యలు, వ్యక్తి గత, వృత్తిరీత్యా సంబంధిత సమస్యలు విన్నవిం చుకోవచ్చని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం పోలీస్‌శాఖ కట్టుబడి ఉందన్నారు.

# అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, జననేత న్యూస్: టెక్కలి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని వ్యవసాయాశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు అధికారులను హెచ్చరించారు. నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, రహదారులు, ఎన్ఆర్ఈజీఎస్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖల డీఈలు, ఏఈలు, ఇతర అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి గ్రామానికి రహదారులు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సాగునీటి అందుబాటుపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా ప్రణాళికాబద్ధగా సాగాలని అధి కారులకు సూచించా రు. కాలువల్లో పేరు కుపోయిన పూడికను తొలగించే పనులను వేగవంతం చేసి, నీటి సరఫరా సజావుగా జరిగేలా చూడాలని ఆదే శించారు. పాకివ లస నుంచి కొత్తపల్లి వరకు జరుగుతున్న రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్యల పరిష్కారంపై కూడా మంత్రి అధికా రులకు స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. కన్నేవలస



గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రావాడ జగన్నాథరావు ఇటీవల జరిగిన ప్రమాదం లో మరణించాడు. అతడు టీడీపీ సభ్యత్వం తీసు కోవడంతో బీమా మంజూరు కావడంతో అతడి కు టుంబానికి రూ.5లక్షల చెక్కులను మంత్రి అంద జేశారు. రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, పీఏసీఎస్ మాజీ అధ్య క్షుడు హరివర(ప్రసాద్, టీడీపీ నాయకులు బోయిన సత్యశ్రీనివాస్, విజయలక్ష్మి, కామేశ్వరరావు, పట్ట సింహాచలం, రావాడ రాజేష్‌కుమార్ పాల్గొన్నారు

# శ్రీకాకుళంలో పంటల ఉత్పత్తి పుష్కలం: పీవీ సత్యనారాయణ

శ్రీకాకుళం, జననేత న్యూస్: జిల్లాలో పంటల ఉత్పత్తి పెంచేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకుడు పీవీ సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉత్తర కోస్తా మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ మండలి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తర కోస్తా జిల్లాల్లో నూతన సాంకేతిక పద్ధతుల ద్వారా ఉత్పాదకత పెంచవచ్చని తెలిపారు. రైతుల వద్దకు పరిశోధన ఫలితాలు చేరవేయడం ద్వారా వివిధ పంటల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయ ప్రతినిధి ఏవీ రమణ మాట్లాడుతూ.. ఉత్తర కోస్తా జిల్లాల్లో తక్కువ భూసారం ఉంటుందని, నేలలో కార్బన్ శాతాన్ని పెంచడంతో పాటు, జీవన ఎరువుల వినియోగం ద్వారా భూసారాన్ని పెంచవచ్చని తెలిపారు. దీంతో వరి, నూనెగింజల సాగు



ద్వారా అధిక ఆదాయం పొందవచ్చన్నారు. నాబార్డు జీఎం రవికృష్ణ మాట్లాడుతూ.. డ్రోన్ టెక్నాలజీ వినియోగానికి గాను ఆర్థిక సహాయం అందజేస్తామని, ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల వ్యవసాయాధికారులు మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో లాభసాటి వ్యవసాయం ఉండేలా సాంకేతికతలను రూపొందించి, రైతులకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు, ఇతర అనుబంధ శాఖల అధికారులు చర్చించి 2026-27 సంవత్సరానికి గాను కార్యాచరణను రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అభ్యుదయ రైతులు, వివిధ పంటల ప్రధాన శాస్త్రవేత్తలు, వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ సీహెచ్.ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



శ్రీకాకుళం, జననేత న్యూస్: పీఎం జన్‌మన్ గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సీతంపేట ఐటీడీఏ పీవో స్వప్నిల్ పవర్ దినకర్ అన్నారు. కోదూరులో జరుగుతున్న గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణాలు వేగంతం చేసుకోవాలని, బిల్లులు కూ డా సకాలంలో మంజూరు అయ్యేలా చూస్తాన న్నారు. పీడీ డి.రమాకాంతారావు, హౌసింగ్ ఈఈ వెంపడాపు నరసింహారావు, డీఈ ఎం.మోహన రావు, ఏఈ వై.సీతారామరాజు ఇంజనీరింగ్ సహా యకులు తదితరులు పాల్గొన్నారు.

# 'వరకట్నం సాంఘిక దురాచారం'

శ్రీకాకుళం, జననేత న్యూస్: వరకట్నం సాంఘిక దురాచార మని, వరకట్నం ఇచ్చినా, పుచ్చుకున్నా చర్యలు తీసుకునే అవకాశం ఉందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. కార్పొరేషన్‌పరిధి కిల్లిపాలెం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కట్నం ఇవ్వడం ఒకప్పుడు సంప్రదాయం గానో అనవాయితీ గానో ఉండేదని, కాని ఇప్పుడు అది నేరమన్నారు. కార్యక్రమంలో పోక్సో న్యాయస్థానం న్యాయాధి కారి ఎన్.సునీత, దిశ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.నారీమణి, పాఠశాల హెచ్ఎం జి.శశికళ, వై.హిమబిందు, బాడాన దే వభూషణ్‌రావు పాల్గొన్నారు